
# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

శుక్రవారం I 21 I జూలై I 2023 I పేజీలు : 7

# అత్యవసర చర్యల పట్ల కేసీఆర్ ఆదేశం

## ప్రత్యేకాధికారులుగా అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, జూలై 20(మనం బ్యూరో) :** గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరీ నది ఉదృతంగా ప్రవహిస్తున్నందున ప్రభుత్వం మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఈ నేపథ్యంలో చేపట్టవలసిన అత్యవసర చర్యల పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సి.ఎస్ శాంతి కుమారికి పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తూ తక్షణ చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు. భద్రాచలంలో ముంపుకు గురయ్యే అవకాశాలున్న తోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్దంగా వుండాలన్నారు. గతంలో వరదల సందర్భంగా సమర్ధవంతంగా పనిచేసిన అధికారుల సేవలను వినియోగించుకోవాలని సిఎం తెలిపారు. ప్రస్థుతం హైద్రాబాద్ కలెక్టర్ గా పనిచేస్తున్న దురిశెట్టి అనుదీప్ ను తక్షణమే బయలుదేరి భద్రాచలం వెల్లి అక్కడి పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్దంగా వుండాలని సిఎం ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంతో పాటు, కలక్టరేట్ లో ఎమ్మార్వో కార్యాలయాల్లో కంట్రోల్ రూం లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను ఎన్డీఆర్ ఎఫ్ దళాలను అందుబాటులో వుంచాలని సిఎం ఆదేశించారు. సిఎం ఆదేశాలమేరకు కంట్రోల్ రూం సహా హెలీకాప్టర్లు సంబంధిత సహాయకచర్యలకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేసిన అధికారయంత్రాంగం, భద్రాచలంలో సహాయక చర్యలకు సిద్దంగా వుంది. రెవిన్యూ, పంచాయితీ రాజ్, వైద్యారోగ్యశాఖ, డిసాస్టర్ మేనేజ్మెంట్, సహా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలని , ఇందుకు సంబంధించి సమన్వయం తో తక్షణ చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సిఎం కేసీఆర్ ఆదేశించారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా వుందని సిఎం కేసీఆర్ స్పష్టం చేశారు.



## నేడు గోదావరి వరద ఉధృతిని పరిశీలించనున్న మంత్రి పువ్వాడ

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో భద్రాచలంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో స్వయంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి కేసీఅర్ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కి ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారం 11 గంటల నుండి వరద ఉదృతి తగ్గే వరకు భద్రాచలంలోనే ఉండి మంత్రి పువ్వాడ పర్యటించనున్నారు. మంత్రి పువ్వాడతో పాటు గత కలెక్టర్ అనుదీప్ సైతం భద్రాచలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను కలిసి వారికి భరోసా కల్పించనున్నారు.

# కేంద్రంలో... రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారం

**- పార్టీని అధికారంలో తేవడమే మనందరి లక్ష్యం**

**- అందుకోసం నాలుగు మెట్లు దిగి పనిచేయడానికి నేను సిద్ధం**

**- ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వర్గాలు లేవు**

**- ఉన్నదంతా ఒకటే వర్గం... అదే కాంగ్రెస్ వర్గం**

**- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ శ్రీనివాస రెడ్డి**

**- తొలిసారిగా డీసీసీ కార్యాలయంలో అడుగుపెట్టిన పొంగులేటి**

**- ఘనస్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ శ్రేణులు**

**- తొలుత నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీతో స్వాగతం**

**ఖమ్మం, జూలై 20(మనం బ్యూరో) :** కేంద్రంలో... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే మనందరి లక్ష్యమని... అందుకోసం నాలుగు మెట్లు దిగి అయినా తాను పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో పొంగులేటి గురువారం అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయనకు డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు సహా ఇతర కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని, ఉన్నదంతా ఒకటే వర్గం కాంగ్రెస్ వర్గం అన్నారు. చెప్పిన మాటలు చెప్పకుండా ప్రజలకు మాయ మాటలను చెప్పి రెండుసార్లు అధికారంలోకి 7లో..







# ముంపు ప్రాంతంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భద్రాచలం, జూలై 20 (మనం న్యూస్) :** భద్రాచలంలోని గోదావరి వరద క్రమంగా పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు.గురువారం నాడు భద్రాచలంలోని వరద ముంపు ప్రాంతమైన కొత్త కాలనీని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తో కలిసి పరిశీలించారు. వరద నీటిలో మునిగిపోయిన పది కుటుంబాల వారిని భద్రాచలంలోని పునరావాస కేంద్రానికి తరలించి గోదావరి వరద పెరిగే సూచన ఉన్నందున,మిగతా కుటుంబాల వారు కూడా పునరావాస కేంద్రానికి వెళ్లాలని ప్రజలకు సూచించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గురువారం నాడు మూడు గంటల 20 నిమిషాలకు గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసి గోదావరి పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రస్తుతానికి గోదావరి వరద క్రమంగా పెరుగుతుందని అర్ధరాత్రికి 46 అడుగులు వరకు పెరగవచ్చని,దానికి తగినట్లు ముంపు ప్రాంత ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశామని,రెండో ప్రమాద హెచ్చరిక వరకు గోదావరి పెరిగిన అధికారులను సిబ్బందిని ఆయా ప్రదేశాలలో సిద్ధంగా ఉంచామని అన్నారు. ఇంకా కొత్త కాలనీలోని 21 కుటుంబాలను రేపటి వరకు పునరావాస కేంద్రాలకు తరలిస్తామని అన్నారు. అనంతరం విస్టా కాంప్లెక్స్ లోని పంపు హౌస్ ను , గుడిమెట్ల దగ్గర ప్రదేశాలను పరిశీలించి,నీరు నిలవ లేకుండా చూడాలని వరద నీటిలో కొట్టుకు వచ్చిన చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని భద్రాచలం స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి గ్రామపంచాయతీ ఈవోకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ,ఆర్డీవో రత్న కళ్యాణి ,తాసిల్దార్ రామకృష్ణ ,ఇరిగేషన్ ఎస్సీ వెంకటేశ్వర్లు, ఏ ఈ ఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





### రాత్రి 10 గంటలకు 44.30 అడుగులు

భద్రాచలం వద్ద గోదావరి వరద గురువారం రాత్రి 10 గంటలకు 44.30 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. గోదావరి నుండి 9 లక్షల 88 వేల 792 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం 3.19 గంటలకు 43 అడుగులకు చేరినందున మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆమె చెప్పారు. వరద ఉదృతి దృష్ట్యా ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆలయ నిర్మాణానికి రాయల ఆర్థిక సాయం



**తిరుమలాయపాలెం, జూలై 20 (మనం న్యూస్) :** మండలంలోని వేదుళ్ళ చేరువు గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ ఆలయ నిర్మాణం కోసం టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు 30 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మహేష్, గందసిరి శ్రీను, కంపాటి శ్రీనివాసరావు, చామకురి దర్గయ్య, సుంటి రాములు, సాయి, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పిల్లలమర్రి లక్ష్మయ్య, నాగరత్నమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన భోజనశాల ప్రారంభం



**మధిర,జూలై20(మనం న్యూస్):** పిల్లలమర్రి నరసింహారావు, అన్నపూర్ణమ్మ దంపతుల ఆర్థిక సహాయంతో మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బోజనశాలను గురువారం వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ, ప్రధానోపాధ్యాయులు వూట్ల శంకర్రావు, పిల్లలమర్రి రాంబాబు స్వాతి, రావిరాల లక్ష్మణ్ రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు , బీసీలు అందరికీ బీసీ బందు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**ఎర్రుపాలెం, జులై 20 ( మనం న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇల్లు నిర్మించుకునే వారికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తేలప్రోలు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశాన్ని మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు నాగలవంచ వెంకట్రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ బీసీల అందరికీ లక్ష రూపాయల బిసి బందును అమలు పరచాలని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులందరికీ మొదటి విడత లోని లక్ష రూపాయల సహాయాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, సగ్గుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, ఎస్.కె లాలా దూదిగం బసవయ్య, మోక్షానందం, సుబ్బారెడ్డి, ఎస్.కె రోషన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీని కలిసిన 'మనం' బృందం

**తల్లాడ, జూలై 20,( మనం న్యూస్):** మండల కేంద్రమైన తల్లాడ లో మనం పేపర్ బృందం గురువారం కలిసింది. బ్యూరో నామా పురుషోత్తం ఆధ్వర్యంలో తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వర్తమాన రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లాడ మండలం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిందని ఎంపిపి తెలిపారు. రాబోయే కాలంలో కూడా సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంపీపీ తెలిపారు. ఎంపిపిని కలిసినవారిలో మనం పేపర్ ఖమ్మం జిల్లా బ్యూరో నామా పురుషోత్తం, కొత్తగూడెం స్టాపర్ శివమూర్తి, జిల్లా మేనేజర్ సురేష్, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి టి.దేవా, మధిర అరుణ్, అశ్వారావుపేట ఆర్సీ టి.మల్లేశ్వరరావు, మణుగూరు ఆర్సీ స్టాలిన్, ఇల్లందు ఆర్సీ ఏ.ఎస్ రావు, తల్లాడ రిపోర్టర్ తాళ్లూరి దరగయ్య తదితరులు ఉన్నారు.



# కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే డ్రైవర్లు కూడా కార్యకర్తలే

### రాజేష్ కుమారునికి 10 లక్షల డిపాజిట్

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**తిరుమలాయపాలెం, జూలై 20 (మనం న్యూస్):** కమ్యూనిస్టు పార్టీలో పని చేసే డ్రైవర్లు కూడా కమ్యూనిస్టు కార్యకర్తలే డ్రైవర్ బట్టి రాజేషు సంతాప సభలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు తిరుమలయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ గారి డ్రైవరు బట్టి రాజేషు ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది. బట్టి రాజేష్ సంతాప సభ సుబ్బిలిలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగింది తమ్మినేని మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే డ్రైవర్లు సైతం కమ్యూనిస్టు కార్యకర్తలని వారి అంకితభావంతో పనిచేస్తారని ఆ కోవకు చెందిన బట్టి రాజేష్ అని బట్టి రాజేషు ఆకస్మికంగా మృతి చెందటం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయ సాధన కోసం పార్టీ కట్టుబడి ఉంటదని ఆ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన అన్నారు ముందుగా బట్టి రాజు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు అట్లాగే బట్టి రాజేష్ కుటుంబానికి సిపిఎం పార్టీ రాష్ట్ర జిల్లా కమిటీలు కలిసి 10 లక్షల రూపాయల ల భార్య కుటుంబానికి పార్టీ విరాళాన్ని ఆ యొక్క కుటుంబానికి అందజేశారు ఆ యొక్క మొత్తాన్ని డబ్బులను బట్టి రాజేష్ కుమారుడు పేరు మీద డిపాజిట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు అట్లాగే సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ బట్టి రాజేషు నిబద్ధతగల కార్యకర్తని రాష్ట్ర మొత్తం తిరిగే టైములో కంటికి రెప్పలాగా డ్రైవింగ్ చేసి మా అందరికీ తోడుగా ఉండేవాడని రాజేష్ లేని లోటు తీరని లోటు అని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పార్టీ జిల్లా నాయకురాలు బుగ్గ వీటి సరళ మాచర్ల భారతి మెరుగు సత్యనారాయణ ఎస్పీ బసీరుద్దీన్ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ఉరడి సుదర్శన్ రెడ్డి నవీన్ రెడ్డి వృషభం వశపొంగు వీరన్న తంగేళ్ల రమేష్ నాగటి సురేష్ తుళ్లూరు నాగేశ్వరరావు దాసరి మహేందర్ ఎస్ డి జియావుద్దీన్ ఎస్టీ జావేద్ సంకీర్తన రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య కళ్యాణమంటపం అధ్యక్షునిగా పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఎన్నిక ఏకగ్రీవం



**వైరా, జులై 20(మనం న్యూస్ ) :** వైరా ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన అధ్యక్షులుగా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళ్యాణ మంటపంలొ గురువారం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నంబూరి మధుసూదనరావు అధ్యక్షతన జరిగింది. కళ్యాణ మండపం కార్యవర్గాన్ని నంబూరు మధు ప్రకటించారు. మంటపం గౌరవ అధ్యక్షులుగా వనమా విశ్వేశ్వరరావు, అధ్యక్షులుగా డాక్టర్ పెరుమాళ్ కృష్ణమూర్తి ఉపాధ్యక్షులుగా గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి నాగి మిట్టపల్లి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా నూకల శ్రీనివాసరావు కోశాధికారిగా మిట్టపల్లి రమణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వజినేపల్లి చక్రవర్తి జాయింట్ సెక్రటరీగా రాయపూడి వెంకటేష్ మిట్టపల్లి సతీష్ కొమిశెట్టి శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మధుసూదనరావు తెలిపారు. కళ్యాణమంటపం సలహాదారులుగా కొణతాల పల్లి వెంకట సుబ్బారావునూకల ప్రసాదరావు దొడ్డా సుధాకర్ మిట్టపల్లి సత్యం బాబు అనుమోలు కృష్ణార్జునరావు.నాళ నాగేశ్వరరావు నంబూరి శ్రీనివాసరావు తో పాటుగా 10.మందినిసలహాదారులగా నియమించారు. ఎన్నికల కమిటీ అధికారిగా వనమా విశ్వేశ్వరరావు నిర్వహించారు .అనంతరంనూతన అధ్యక్షులు పెరుమాళ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ తన మీద నమకంతొ మంటపం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. తొందర లోనే ప్రమాణస్వీకారం తేదిన కార్యవర్గం తో చర్చించి తెలుపుతామని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు వైశ్య ప్రముఖులు వైరా లయన్స్ క్లబ్ వాసవి క్లబ్ ఆర్యవైశ్య పట్టణ మరియు మండల మహిళా సంఘాలు పట్టణ యూత్ అభినందనలు తెలియజేశారు.



# ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి

## -సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా
## -గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు కేటాయించాలి
## -పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి చేయాలి

**వైరా, జులై 20(మనం న్యూస్ ):** వైరా మండల పరిధిలోని ఇండ్లస్థలాలు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు చేయాలి అని గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలి అని లబ్ధిదారులను గ్రామ సభలు ద్వారా ఎంపిక చేయాలని కొండకూడెం,రెబ్బవరం,విప్పల మడక, అష్ణగుర్తి,గరికపాడు,ఖనాపురం గ్రామాల్లో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలు, మహిళలు వైరా లో ప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం కు ఐదు వేల గృహలక్ష్మి పథకంలో మంజూరు చేయడం వల్ల పేదలకు అందరికీ ఇండ్లు మంజూరు అయే అవకాశం లేదు అన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చేసి లబ్దిదారులకు ఇస్తామని చెప్పి ఆచరణ లో సాధ్యం కాకపోవడం తో స్వంత స్థలాలు ఉన్న ప్రజలకు గృహలక్ష్మి ఇండ్లు మంజూరు పథకం తీసుకువచ్చింది అని ఇండ్లు స్థలాలు లేని నిరుపేదలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు, మండలంలో అనేక



గ్రామాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం పూర్తి కాకపోవడంతో గ్రామాల్లో మొండి గోడలు దర్శనం చేస్తు ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుంది అని నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు కార్యదర్శి వర్గ సభ్యులు తూము సుధాకర్,బాజ్జోజ్ రమణ, బాణాల శ్రీనివాసరావు, ఓర్స్ సీతారాములు,తోట కృష్ణవేణి, బత్తుల ప్రమీల దొంతబోయిన గట్టమ్మ, మజీద్ బి, రహెనా నూకల వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ సుబ్బారాజు వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన రామ్మూర్తి నాయక్

**కారేపల్లి, జూలై 20 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక్ గురువారం మండల పరిధిలోని గుట్ట కింద గుంపు, సూర్య తండా, బజ్యాతండ, గేటు కారేపల్లి, దుబ్బ తండా, కమలాపురం, కారేపల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు, గుట్ట కింద గుంపు గ్రామంలో సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. సూర్య తండా గ్రామంలో ఆటో డ్రైవర్ మాలోత్ సంపత్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు భూక్య హుస్సేన్ కాలికి ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. భజ్యాతండా గ్రామంలో కాంగ్రెస్ నాయకులను కలిసి పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. దుబ్బతండా, గేట్ కారేపల్లి, కమలాపురం, మేకల తండా గ్రామంలో కాంగ్రెస్ నాయకులను కలిసి కురుస్తున్న వర్షంతో పంటల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు, వర్షాల కారణంగా కరెంట్ పోల్స్ ను పెట్టుకోవద్దు అని, విద్యుత్ మోటార్లు జాగ్రత్తగా వాడాలని, వాగులు వంకలు



దాటుతున్న క్రమంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల, ఎంపీటీసీ పార్వతి, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ మనియర్, ఓం ప్రకాష్ బూబ్, రాందాస్, మాలోత్ వీరన్న, లకావత్ రాజేష్, హనుమ, ఇస్లావత్ రాజేష్, గమిడి నరసింహారావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన జెడ్పీ ఛైర్మన్ కమల్‌రాజ్

**బోనకల్, జూలై 20(మనం న్యూస్) :** మధిర నియోజకవర్గం ముదిగొండ, చింతకాని, బొనకల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ సిఫారసుతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో మండల, గ్రామ ప్రజాప్రతినిధులతో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్ కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ముదిగొండ మండలంలో 16 చెక్కులు 5,91,000/- లక్షల రూపాయలు, చింతకాని మండలంలో 10 చెక్కులు 3,80,000/- లక్షల రూపాయలు, బోనకల్ మండలంలో 21 చెక్కులు 7,42,000/- లక్షల రూపాయలు, మొత్తం 47 చెక్కులు 17,13,000/- (17 లక్షల 13 వేలు రూపాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గొప్ప హృదయంతో చెక్కులను మంజూరు చేసి



ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, మన కష్టాలలో ఆదుకున్న ఇంతటి గొప్ప ముఖ్యమంత్రిని రాష్ట్ర ప్రభుత్వాన్ని లబ్ధిదారులందరూ ఆశీర్వదించి మరింత అండగా ఉండాలన్నారు.

## పొంగులేటి కి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



**ఎర్రుపాలెం, జూలై20(మనం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా ఖమ్మం జిల్లా సంజీవరెడ్డి భవన్ వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎర్రుపాలెం కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమం ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమాలు కృష్ణారావు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటరామిరెడ్డి, బుర్ర వెంకట నారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రజాకార్లను గుర్తుకు తెస్తున్న ప్రభుత్వం: కొవూరి



**ఏన్కూరు, జూలై 20(మనం న్యూస్):** డబుల్ బెడ్ రూంల పరిశీలనకు వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అడ్డుకుని అరెస్టు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరిస్తూ రజాకార్లను గుర్తుకు తెస్తున్నారని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు విమర్శించారు. గురువారం ఆయన ఏన్కూరులో విలేఖరులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం పేదలకు హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ల హామీ ఇంతవరకూ నెరవేర్చకపోగా నిర్మించిన కొన్ని ఇండ్లను సైతం పంపిణీ చేయకుండా జాప్యం చేస్తుండడంతో బాటసింగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను పరిశీలించేందుకు వెళుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రశ్నించే హక్కే లేకుండా పోయిందని, ప్రశ్నించిన ప్రతిఒక్కరినీ అరెస్ట్ చేస్తూ ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల సాధనకోసం ధర్నాలు, నిరసనలు తెలిపినవారిని ఇలా అడ్డుకుంటే రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చింతనబోయిన రాందాస్, గుగులోత్ శశికిరన్, నాయకులు గుగులోత్ రాములు, నారాయణ, మనోహర్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**వైరా, జులై 20(మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా వైరా పోలీస్ స్టేషన్ నందు వైరా ఎస్సై మెడ ప్రసాద్ సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ డదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ కానిస్టేబుల్ బాల్య సిబ్బంది పాల్గొన్నారు.

## అవకాశాలు అందిపుచ్చుకోవాలి



**కారేపల్లి, జూలై20 (మనం న్యూస్) :** విద్యార్థిని విద్యార్థులు చదువులపై దృష్టి సారించి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని కారేపల్లి ఎస్ ఐ పుష్పాల రామారావు ఆన్నారు. గురువారం మండల కేంద్రములోని మైనారిటీ గురుకుల పాఠశాల, ఇంటర్ బాలికల, బాలుర సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ లను సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుందని వాటిని వినియోగించుకోవాలని అన్నారు..ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరములో అత్యధిక అత్యధిక మార్కులు సాదించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహక నగదు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వి కృష్ణ సిబ్బంది శంకర్, శ్రీనివాస్, భుక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అవసరాల అందజేసిన జ్యోతిర్మై ఫౌండేషన్



**కారేపల్లి రూరల్, జూలై 20 (మనం న్యూస్) :** మండల పరిధిలోని గాదెపాడుకు చెందిన భూక్య సంతు ప్రమీల దంపతుల కుటుంబ పరిస్థితులు సరిగా లేకపోవడంతో వైద్య సహాయం కోసం డబ్బు అవసరం అని తెలుసుకున్న జ్యోతిర్మయి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జ్యోతిర్మయి గుగులోత్ గురువారం గాదెపాడులోని సంతు కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం తో పాటు నెలకు సరిపడా నిత్యవసరాలు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతిర్మయి మాట్లాడుతూ తనవంతుగా బాధ్యత కుటుంబానికి సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ బాధిత కుటుంబానికి ఎవరైనా తమకు చేతనైనంత సాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు దసానియా ఉపేందర్ సింగ్, రఘు, మజీద్ పాషా లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు అండగా కాంగ్రెస్

## పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు: చావా శివరామ కృష్ణ

## కార్మికులకు ఉద్యోగ భద్రత,ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి



**తిరుమలాయపాలెం జూలై 20 (మనం న్యూస్) :** గత రెండు వారాలుగా సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతి కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల తెలంగాణ ప్రభుత్వం స్పందించకుండా మొండి వైఖరిని ప్రదర్శించడం హేయమైన చర్య అని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చావా శివరామ కృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోడి కూయక ముందే నిద్రలేచి పార,చీపురు చేతబట్టి వాడవాడలా తిరుగుతూ వీధులన్నీ శుభ్రం చేసి గ్రామాలను స్వచ్ఛ శుభ్రతగా ఉండేలా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నాయమైన సమ్మె పట్ల పట్టించుకోకుండా అధికారులతో బెదిరంపులకి దిగడం దారుణమని ఈ రకమైన చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ఎండనక,వాననక,పగలనక గ్రామాల్లో వెట్టి చాకిరి చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి,ఈఎస్ఐ,పిఎఫ్,ఆరోగ్య భద్రత కల్పించాలాని డిమాండ్ చేశారు.పారిశుద్ధ్య కార్మికులకి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.

## తెలంగాణా మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ ట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షురాలుగా గణేష్ జ్యోతి



**ఖమ్మం కార్పొరేషన్, జూలై 20(మనం న్యూస్) :** తెలంగాణా మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ అండ్ ట్ సోర్సింగ్ ఉద్యోగుల (బిఆర్టియు టిఎస్) యూనియన్ ఉపాధ్యక్షురాలుగా ఖమ్మం కార్పొరేషన్ లో శానిటేషన్ విభాగం లో వార్డ్ ఆఫీసర్ గా 56 వ డివిజన్ లో పనిచేస్తున్న గణేష్ జ్యోతి ఎంపికయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరష్కారం లో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. తనకీ బాధ్యత అప్పజెప్పిన అందరికి ధన్యవాదములు తెలిపారు.

## ప్రమాదాన్ని గోప్యంగా ఉంచిన విద్యుత్ అధికారులు

**బూర్గంపహాడ్ జులై 20 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్ మడలం మొరంపల్లి బంజర గ్రామం సబ్ స్టేషన్ పరిధిలో గత మూడు రోజుల క్రితం అంజనాపురం కు చెందిన ఇద్దరు ప్రైవేట్ వర్కర్లు స్తంభాలపై వర్క్ చేస్తుండగా ఎర్త్ వచ్చి వాళ్లు స్తంభాలపై పడిపోయి ఇద్దరికీనడుములు విరిగిపోయానని ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతున్నట్టు పరిస్థితి విషమంగా ఉందని సమాచారం... గోప్యంగా ఉంచిన విద్యుత్ శాఖ అధికారులు.. మండలంలో సబ్స్టేషన్ పరిధిలో చాలామంది లైన్మెన్లు వర్కర్లు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎర్త్ పరికరాలు తమ వెంట తీసుకు వెళ్లకుండా స్తంభాలు ఎక్కుతున్నారని కనీసం వాళ్లకు టార్చ్ లైట్ కూడా ఉండటం లేదని. వర్షాకాలం ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## ఏజెన్సీలోని గౌడ లను ఎస్టీలుగా గుర్తించాలి



**దమ్మపేట, జూలై 20(మనం న్యూస్) :** ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి గౌడ్ కులస్తులను ఎస్టీలు గా గుర్తించాలి అని మాజీ మంత్రి వర్యులు తుమ్మల నాగశ్వరరావుకు గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి నివాసంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమం లో మరగాని నాగేశ్వరరావు , కాసానీ ప్రసాద్ ,మంగేశ్వరావు ,పెద్దగౌండ్ల నరసింహారావు ,బండి ప్రసాద్ , కేబుల్ టీవీ సుబ్బారావు , మడిపల్లి వెంకటేశ్వరరావు ,మడిపల్లి శ్రీమన్నారాయణ , చీపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నిరసన

**భద్రాచలం, జూలై 20( మనం న్యూస్ ):** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ దశ పోరాట కార్యక్రమంలో భాగంగా గురువారం భద్రాచలం సబ్ కలెక్టర్ వారి కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతిపత్రం అందచేశారు. ప్రతినెల మొదటి తేదీకే అన్ని జిల్లాలకు పెన్షన్లు ఇవ్వాలని , బకాయి పడ్డ రెండు డి వాయిదాలను వెంటనే ప్రకటించాలి. 1-7.202 3నుండి వర్తించినట్లు పే రివిజన్ కమిషన్ ( పి ఆర్ సి) వేయాలి,. ఐ. ఆర్. ప్రకటించాలి. ఈ హెచ్ ఎస్ స్కీము కింద ఎలాంటి కంట్రిబ్యూషన్ లేకుండా హెల్త్ కార్డుల పై కార్పోరేట్ ప్రైవేట్ హాస్పిటల్స్ లలో ఉచిత వైద్యం అందించాలి .గరిష్ట పరిమితి తొలగించాలి. ఫ్రీ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీము అమలు చేయాలి. రిటైర్ అయిన తర్వాత తదుపరి ఉద్యోగంలో ఉన్న సమయంలో అన్ని హెల్త్ కార్డులను ఆరోగ్యశ్రీయే అప్డేట్ చేయాలి .అన్ని జిల్లాలలో వెల్నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి పటిష్ట పరచాలి కోరారు. ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. సుబ్బయ్య చౌదరి పంపన సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం భద్రాచలం ఆర్డీవో రత్నకుమారి కి వినతిపత్రం అందచేశారు. ఈ బృందంలో జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ల నాగేశ్వర రావు. భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందువెంకటేశ్వర రావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. నాళంసత్య నారాయణ.పంపన సత్యనారాయణ . . సుబ్బయ్య చౌదరి. మాదిరెడ్డి రామ్మోహనరావు. రాజబాబు. ఏటకాని సత్యనారాయణ. బందు నరసింహారావు. టి దాసు. చుక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితం.. రామాలయం పరిసర ప్రాంతాల ముంపు

## సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ముంపు ప్రాంత ప్రజల ధర్నా



**భద్రాచలం, జూలై 20( మనం న్యూస్ ):** ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా రామాలయం పరిసర ప్రాంతాలు ముంపుకు గురైనాయని, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తక్షణమే పెద్ద మోటార్లు ఏర్పాటు చేసి వర్షపు నీటిని డంపింగ్ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ముంపు ప్రాంత ప్రజలు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో రత్న మాల కి రామాలయం పరిసర ప్రాంత ప్రజలను రక్షించాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు మాట్లాడుతూ సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంతాలలో ఈనెల 7, 8 తేదీలలో పాదయాత్ర నిర్వహించి ముంపు నుండి భద్రాచలాన్ని రక్షించాలని ముందస్తు చర్యలు చేపట్టాలని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఫలితంగా నేడు ముంపు ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని విమర్శించారు. గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి వరద మొదటి ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రవహిస్తున్న సమయంలో భద్రాచలం పట్టణంలోని రామాలయం పరిసర ప్రాంతాలు, విస్తా షాపింగ్ కాంప్లెక్స్ వరద నీటికి ముంపుకు గురైందని అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందని అన్నారు. అధికారులు రివ్యూ మీటింగ్ లు పెట్టుకొని చేసింది ఏమిటని ప్రశ్నించారు. వర్షాలు తీవ్రంగా పడుతూ గోదావరి ఉధృతి పెరుగుతున్న పరిస్థితుల్లో ఇప్పుడు హడావుడిగా ఇరిగేషన్ అధికారులు కరకట్ట స్లూయిజు లాకులు మరమ్మతులు చేస్తున్నారని, ఇదేమిటని అధికారులను అడిగితే ఎస్టిమేషన్లు పంపినా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాలేదని మమ్మల్ని ఏం చేయమంటారని సమాధానం చెప్పడం దారుణమని అన్నారు. గోదావరి వరద ముంపు పట్ల, భద్రాచలం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. గత సంవత్సరం వచ్చిన వరదల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందే మేలుకోవాల్సిన ప్రభుత్వం నేటికీ ముందస్తు చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని అన్నారు. గత సంవత్సరం రూ1000 కోట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదని వారు దుయ్య బట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మీనమేషాలు లెక్కపెట్టకుండా గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పరిసర ప్రాంతాలను కాపాడడం కోసం సత్వరమే చర్యలు చేపట్టాలని, రామాలయం విస్తా కాంప్లెక్స్ ముంపుకు గురికాకుండా గత సంవత్సరం మాదిరిగా సింగరేణి, బిపిఎల్ వారి సహకారంతో పెద్ద మోటార్లు ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు ఎస్ రామకృష్ణ, సీనియర్ నాయకులు ధనకొండ రాఘవయ్య, శ్రీనివాస్ ముంపు బాధిత ప్రజలు పాల్గొన్నారు..

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్త

**కూలిపోయే ఇండ్లలో ఉండొద్దు....**

**చెరువులు వాగులు, గోదావరి వద్దకు వెళ్లొద్దు...**

**విద్యుత్ స్తంభాలతో జాగ్రత్త వహించాలి.**

**అత్యవసరమైతే పోలీసులను రెవెన్యూ ను సంప్రదించాలి...**

**చర్ల సిఐ బి అశోక్. తహశీల్దార్ భరణి బాబు**





**చర్ల జులై 20 (మనం న్యూస్) :** సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చర్ల మండల పరిధిలోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని చర్ల సిఐ బి అశోక్, మండల తహశీల్దార్ భరణి బాబు సూచించారు. అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు సురక్షిత నివాసాలకు తరలి వెళ్లాలని అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలో ఉండే ఇండ్లలోకి వర్షపు నీరు చేరకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు గ్రామ సమీపంలోని చెరువులు వాగులు గోదావరి పరివాహక ప్రాంతాలు కాబట్టి రైతులు వ్యవసాయ కూలీలు పశువుల కోసం కానీ వ్యవసాయ పనుల నిమిత్తం గాని అటువైపు వెళ్ళకూడదని హెచ్చరించారు. పిల్లలు యువకులు, బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు మరి ముఖ్యంగా విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ళవద్దని ఇంట్లో ఎలక్ట్రిక్ వస్తువుల నుంచి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ట్రాన్స్ఫార్మర్లతో కరెంటు మోటార్లతో జాగ్రత్త వహించాలని తెలిపారు అదేవిధంగా లోతట్టు ప్రాంతంలో ఉన్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే రెవెన్యూ వారికి గాని పోలీస్ వారికి గాని తెలియజేయాలన్నారు.

# దాతృత్వాన్ని చాటిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

## - 200 మంది పేద విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు

## - కొత్తగూడెం ఆర్టీసి డిపో మనేజర్ కి 10వేల రూపాయలు అందించిన ఎడవల్లి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (మనంప్రతినిధి) :** బడుగు బలహీన వర్గాలను, ఆపదలో, అవసరాల్లో ఉన్న వ్యక్తులను ఆదుకోవడంలో ముందుండి తన వంతు సహాయంగా వేలాదిమందికి సహాయం అందించిన దాతృత్వ గుణం కలిగిన టిపిసిసి కార్యదర్శి ఎడవల్లి కృష్ణ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కాలేజీ చదువుల కొరకు నిత్యం ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న200 వందల మంది పేద విద్యార్థుల కోసం, టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఉచిత బస్ పాస్ నిమిత్తం డిపో మేనేజర్ వెంకటేశ్వరావు కి పది వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గంలో చదువు కోవడానికి విద్యార్థిని విద్యార్థులు చాలా మంది ఉన్నారని, కొందరికి ఆర్థిక పరిస్థితి సహకరించక కాలేజ్ కు హాజరయ్యేందుకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని, ఏ విద్యార్థి కూడా కాలేజ్ కి రావడానికి ఇబ్బంది పడ కూడదని వారి సౌకర్యార్థం ఉచితంగా బస్ పాస్ ల కోసం గురువారం డిపో మేనేజర్ కి డబ్బులు అందించారు. సేవే తన మార్గం సేవే తన లక్ష్యమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆర్టీసీ ఉద్యోగులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెనకు తీసుకోవాలి

### - రైతులకు క్షమాపణ చెప్పాలి

### - అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కంటున్న పగటి కలలు నెరవేరవు

### - కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (మనంప్రతినిధి) :** రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే వనమా స్పష్టం చేశారు. గురువారం చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో రైతు ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా రైతు సమ్మేళనంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనైనా తెలంగాణ రైతులందరూ ఐక్యంగా ఉండి తమకు ద్రోహం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే వనమా రైతు సోదరులకు పిలుపునిచ్చారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇటీవల ఉచిత విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని రైతులతో రైతు సమ్మేళనం ఏర్పాటు చేసి, రైతులతో జరిపిన సమ్మేళనంలో, తెలంగాణ సీఎం కేసీఆర్ వేలకోట్ల రూపాయల వ్యయంతో ఎన్నో కష్టనష్టాలకు వచ్చి రైతులకు ఉచిత విద్యుత్తు నందిస్తుంటే, రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడం హాస్యాస్పదమని తక్షణమే రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అలాగే రైతుల క్షమాపణ చెప్పాలని, రైతులను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ సారధ్యంలో నడుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో వనమా రాఘవేందర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, చుంచుపల్లి ఎంపీపీ బాదావత్ శాంతి, ఎంపిటిసి భుఖ్య రుక్మిణి, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, సర్పంచులు మోతీ, పోడియం సుజాత, తాటి పద్మ, రతన్ నాయక్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కరుణాకర్, మండల పార్టీ అధ్యక్షులు ఉమర్, డైరెక్టర్ మల్లేష్, నిమ్మల సాగర్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు అనుదీప్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్, బొమ్మిడి శ్రీకాంత్, కన్ని, అజీజ్ ఖాన్, బుచ్చయ్య, లక్ష్మణ్ నాయక్, భాస్కర్, శ్రీకాంత్, ఫోటోగ్రాఫర్ రాజేష్, అచ్చ నరేందర్, హమీద్, రాసేపల్లి ప్రసాద్, కుమారస్వామి, బాదావత్ శ్రీకాంత్ మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు సంఘం నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునితో పాటు దళ సభ్యుడి అరెస్టు

### - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి

### - రాష్ట్ర కమిటీ సభ్యునిపై 20 లక్షలు, దళ సభ్యునిపై లక్ష రివార్డ్

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (మనంప్రతినిధి):** పోలీసు తనిఖీల్లో గురువారం మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునితోపాటు దళసభ్యుడిని అరెస్టు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మీడియాకు తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. చర్ల పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసులు మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ సిబ్బంది సంయుక్తంగా చర్ల బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టు అజ్ఞాత దళ సభ్యులను అరెస్టు చేసారని, ఇందులో ఒకరు రాష్ట్ర కమిటీ సభ్యులు కాగా మరొకరు దళ సభ్యుడు. అరెస్టు కాబడిన మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మరియు దళ సభ్యుడి వివరాలు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, చింతిర్యాల గ్రామానికి చెందిన సిపిఐ మావోయిస్ట్ పార్టీ స్టేట్ కమిటీ మెంబర్ తోట సీతారామయ్య అలియాస్ కృష్ణన్న అలియాస్ సంజీవ్ ( 65) జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం. నేరెళ్ళ గ్రామానికి చెందిన సిపిఐ మావోయిస్ట్ పార్టీ మెంబర్ పాదం రాజ్ కుమార్ అలియాస్ అమరేందర్ (25)లు పట్టుపడ్డారని,నిందితుల వద్ద నుండి .22 రివాల్వర్, 6 బుల్లెట్లు (.22 కాలిబర్) 3 లక్షల 40 వేల రూపాయల నగదు, మావోయిస్ట్ పార్టీ విప్లవ సాహిత్యం , 2 సెల్ ఫోన్లు,1 మెమొరి కార్డ్, ఒక పెన్ డ్రైవ్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిషేధిత సీపిఐ మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వం ఆదేశాల మేరకు పుల్లూరి ప్రసాద్ రావు ఏ చంద్రన్న మావోయిస్ట్ రాష్ట్ర కమిటీ సభ్యుడు అయిన తోట సీతారామయ్యను హైదరాబాద్ కు వెళ్లి రహస్యంగా పార్టీ సానుభూతిపరులను , ప్రజాసంఘాల సభ్యులను కలుస్తూ సీపీఐ మావోయిస్ట్ పార్టీ సాహిత్యం ద్వారా వారిని ఉత్తేజపరుస్తూ , మావోయిస్ట్ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లి వారిని చురుకుగా పార్టీ కోసం పనిచేసే విధంగా తనని పనిచేయమని ఆదేశించగా అదేవిధంగా తన రక్షణ కోసం ఒక .22 రివాల్వర్ , 6-తుటాలు మరియు ఖర్చు నిమిత్తం 3 లక్షల 40 వేల రూపాయలు ఇచ్చారని, బుధవారం బయలుదేరి రాత్రి భీమారం వద్ద పడుకొని , చంద్రన్న ప్రొటెక్షన్ టీం సభ్యుడైన నరేష్ ( ఎసిఎం ) తో మోటార్ సైకిల్ పై ఉదయం బయలుదేరి చర్లకు వచ్చి , మావోయిస్ట్ పార్టీకి హైదరాబాద్ లో అజ్ఞాతం లో ఉంటూ పని చేస్తున్న మావోయిస్ట్ పార్టీ దళ సభ్యుడైన రాజ్ కుమార్ అలియాస్ అమరేందర్ ను చర్ల వద్ద పరిచయం చేసి నరేష్ తిరిగి వెళ్ళిపోగా , ఇద్దరు కలిసి హైదరాబాద్ కు వెళ్ళడానికి చర్ల బస్ స్టేషన్ వద్ద ఉండగా పోలీసు వారు అరెస్టు చేసారని, వీరిద్దరిపై చర్ల పోలీస్ స్టేషన్లో భారతీయ ఆయుధాల చట్టం , ఊపా చట్టం మరియు ఐపీసీ లోని పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసామని ఎస్పీ తెలిపారు. తోట సీతారామయ్య 1982 వ సం.లో పీపుల్స్ వార్ గ్రూప్ అజ్ఞాతదళంలోకి వెళ్ళి , అక్కడ ఎక్కంటి సీతారామిరెడ్డి ఆద్వర్యంలో నక్సలైట్ కార్యకలాపాలలో పనిచేసాడని, ఆ తర్వాత ఛత్తీస్ఘడ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో పీపుల్స్ వార్ గ్రూప్ కు చెందిన వివిధ నాయకుల నాయకత్వంలో పనిచేశాడని, 2014 వ సం . నుండి స్టేట్ కమిటీ మెంబర్ గా ఉంటూ సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా పనిచేస్తున్నాడని, ఇతను అజ్ఞాతంలో ఉన్న సుమారు 45 సంవత్సరాల వ్యవదిలో చత్తీస్ఘడ్ రాష్ట్రము లోని బీజాపూర్ , సుక్మా , దంతేవాడ , కాంకేర్ మరియు నారాయణపూర్ జిల్లాలలో జరిగిన పలు విధ్వంసకర సంఘటనలలో , హత్యలలో మరియు పోలీసులపై నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ జరిపిన దాడులలో పాల్గొన్నాడని, ఇతనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రివార్డు ప్రకటించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పాదం రాజ్ కుమార్ 2019 సం " లో సిపిఐ మావోయిస్ట్ పార్టీ లో చేరి దళ సభ్యునిగా కొనసాగుతున్నాడని, రాజ్ కుమార్ 2019 సంవత్సరం జులై నెలలో చర్ల మండలం బెస్త కొత్తూర్ గ్రామంలో నల్లూరి శ్రీనివాస్ అనే మాజీ ఎంపిటిసిని హత్య చేసిన ఘటనలో నిందితుడని, 2020 సంవత్సరం కస్తూరిపాడులో పోలీసులపై కాల్పులు జరిపిన ఘటనలో పాల్గొన్నాడని, 2020 లో తిప్పాపురంలో ట్రాక్టర్ మరియు రోడ్ రోలర్ లను తగులబెట్టిన సంఘటనలో ఉన్నాడని, 2020 లో పెద్దమిడిసిలేరు వద్ద చప్టాను పేల్చివేసిన సంఘటలో ఉన్నాడని, 2020 లో నాయకుల కొటేశ్ ను పోలీస్ ఇన్ఫార్మర్ అని చంపిన ఘటనలో నిందితుడని, 2021 లో బత్తిన పల్లి అటవీ ప్రాంతంలో ప్రెషర్ బాంబ్ అమర్చగా అది ప్రేలి ఒక పోలీసు గాయపడిన ఘటనలో పాల్గొన్నాడని, 2021 లో ఛత్తీస్ ఘడ్ , టేకుల గురమ లో సీఆర్పీఎఫ్ పోలీసులపై కాల్పులు జరపి 24 సిఆర్పిఎఫ్ పోలీసులు చంపివేసి ఆయుధాలు లూటీ చేసిన ఘోర ఘటనలో నిందితుడు రాజ్ కుమార్ పాల్గొన్నాడని, ఇతనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రివార్డును ప్రకటించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

సరిహద్దు గ్రామాల్లోని ప్రజలు మావోయిస్ట్ పార్టీ అకృత్యాలను గమనించాలని , కలిసికట్టుగా ఉండి వారిని గ్రామాల్లోకి రానివ్వకుండా అడ్డుకుని వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని కోరుతున్నట్లు, నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీలో పనిచేసే సీనియర్ క్యాడర్ నాయకులు సైతం పోలీసుల చేత అరెస్టు కాబడుతున్నారని, కనుక నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేసే ఇతర అగ్ర నాయకులు మరియు దళ సభ్యులు పోలీసు వారి ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయినట్లయితే ప్రభుత్వం తరఫున వారికి అందే అన్ని రకాల పునరావాస సదుపాయాలను కల్పిస్తామని, ఎస్పీ డాక్టర్ వినీత్ జి విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**భద్రాచలం,జూలై 20( మనం న్యూస్) :** శ్రీ సరస్వతి శిశు మందిర్ అవాస విద్యాలయంలో 75 మంది విద్యార్థినీ విద్యార్థుల కు వికాస తరంగిణి, ఆరోగ్య వికాస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇంగ్లాండ్ కు చెందిన డాక్టర్, భద్రాచలం కు చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ లు వైద్య పరీక్షలు నిర్వహించి,పిల్లలకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమం లో వికాస తరంగిణి ముఖ్య సమన్వయ కర్త పిన్నింటి కమల, జీయర్ మట్ అధ్యక్షులు గట్టు వెంకటాచార్య, ఆరోగ్య, యువ వికాస్ సమన్వయ కర్తలు డాక్టర్ జయభారతి, చారుగుళ్ల శ్రీనివాస్, అన్నపూర్ణ, ప్రధాన ఆచార్యులు గీత, శిశు మందిర్ భోధనా సిబ్బంది భోదనేతార సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్ష భాదిత కుటుంబాలను ఆదుకోవాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (మనంప్రతినిధి) :** జిల్లాలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం పంపిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నాయని, అనే ప్రాంతాల్లో పేదల ఇండ్లు దెబ్బతిని నిరాశ్రయులుగా మారారని, రోడ్లు, కల్వర్లు, డ్రైనేజీలు దెబ్బతిని ప్రజలు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో అనేక గిరిజన గ్రామాలు వరదముంపుకు గురి అవుతున్నాయన్నారు. ప్రజలు ఇండ్లలో ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉండటం వల్ల యుద్ధ ప్రాతిపదికన అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాదితులను ఆదుకోవాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఇండ్లు కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇండ్లు దెబ్బతిన్న వారికి తక్షణమే గృహలక్ష్మి పథకం ద్వారా రూ.10లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీలు, పంటపై తక్షణమే సర్వే నిర్వహించి అత్యవసర సాయం అందించాలని కోరారు. గ్రామాలు, బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులనుంచి ప్రజలను కాపాడాలని కోరారు. సిపిఐ మండల, పట్టణ కమిటీలు గ్రామాలు, బస్తీల్లో పర్యటించి వర్షబాదితుల, నిర్వాసితుల వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

# కుట్టు మిషన్'లకు దరఖాస్తు గడువు పెంచాలి

### -మైనారిటీ కార్పొరేషన్ కు చైర్మన్ కు ఎండీ యాకూబ్ పాషా వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 20 (మనంప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పేద మైనారిటీ మహిళలకు అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు దరఖాస్తు గడువు పెంచాలని జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎం.డి.యాకూబ్ పాషా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఎండీ. ఇంతియాజ్ ఇషాక్ ను కోరారు. గురువారం ఆయనను సంప్రదించి గడువు పెంపు కావాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ బాధ్యత నియోజకవర్గ శాసన సభ్యులకు అప్పగించడంతో మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దరఖాస్తులు ఎక్కడ తీసుకోవాలో, ఎవరికి సమర్పించాలో స్పష్టత లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా మైనారిటీ మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు, దరఖాస్తు చేసుకునేందుకు నేటితో (జులై 20)గడువు ముగుస్తున్నప్పటికీ జిల్లాలో అధికారులు, శాసనసభ్యులు మాత్రం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మహిళలు నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి దరఖాస్తులు ఇవ్వలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలాల వారీగా దరఖాస్తులు స్వికరించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ నేతల జోక్యం లేకుండా ఈ పంపిణీ చేయాలని అన్నారు.

# పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి



**ఆళ్లపల్లి జూలై 20 (మనం న్యూస్)** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు వైఎస్ఆర్ సిపి పార్టీ మండల కన్వీనర్ కరకపల్లి సుధాకర్, మాజీ దలకమాండర్ గణేష్ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పంచాయతీ సిబ్బంది పాత్ర కీలకమని కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని వరి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సిబ్బందినీ పర్మినెంట్ చేస్తూ వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు రేవంత్ రెడ్డి సారీ చెప్పాలా?

## ఎమ్మెల్యేగా రాజీనామా చేసి టీఆర్ఎస్ టికెట్ పై గెలిచి చూపించు హరిప్రియకు సవాల్ విసిరిన కోరం కనకయ్య



**ఇల్లందు జులై 20 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య బల్ సింగ్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ . బుధవారం గార్ల మండలంలోని రైతు వేదిక పై ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. మూడు గంటల కరెంట్ కావాల్నా లేక 24 గంటలు కరెంటు కావాలా అని రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన హరిప్రియ మాటలకు నెవ్వరపోయి వారి మాటలను వ్యతిరేకిస్తూ, మాజీ ఎమ్మెల్యే కోరం విమర్శించారు ప్రస్తుత ఉచిత కరెంట్ అనేది కాంగ్రెస్ పార్టీ ముందుగా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఉచిత కరెంటు ఫైల్ మీద సంతకం పెట్టి రైతులందరూ సంతోషంగా వ్యవసాయం చేసుకోవాలని ఏ రైతు కూడా ఆత్మహత్య చేసుకోవద్దని ఆనాడు రైతుల ఇబ్బందిని కనుక్కొని ఉచిత కరెంటు ఇవ్వడం జరిగింది. అది కాంగ్రెస్ పార్టీ హయాంలో అంతేకాదు రైతులకు రుణమాఫీ పథకాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ. ఈనాడు కూడా ఇచ్చిన మాటని కట్టుబడి ఉంది తప్ప. ఇచ్చిన మాటని నిలుపుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఎందుకంటే నీకు టికెట్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పైన గెలిచినందుకా? నీకు క్షమాపణ చెప్పాలా. టికెట్ తో పాటు డబ్బులు ఇచ్చినందుకు క్షమాపణ చెప్పాలా? ఆ రోజు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు క్షమాపణ చెప్పాలా? కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన నీవు ఎమ్మెల్యేగా ఉండడానికి నీకు ఏమాత్రం అర్హత లేదు. ముందు ఎమ్మెల్యే గా రాజీనామా చేసి మాట్లాడు అంతేకానీ నీకు ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడితే ఎవరు కూడా సహించరు అని హెచ్చరించారు. ఇకపై రైతు వేదికల మీద పార్టీ మీటింగ్ పెడితే సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాలయం ఎంతనో రైతు వేదిక కూడా అంతే అది గుర్తుంచుకొని నడుచుకోమని ఈత బోధ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రైతులకు ఇంకా మెరుగైన సేవలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలంగాణ ఇచ్చిన పార్టీగా గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ రాబోయే రోజుల్లో ఆశీర్వదించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండల అధ్యక్షులు పులి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, పట్టణ కార్యదర్శి వాసుదేవ్, పంచాయతీ పరిషత్ జిల్లా చైర్మన్ ఎండి ఇబ్రహీం, ఐ ఎన్ టి సి నాయకులు సెంట్రల్ కమిటీ నాయకులు మహబూబ్, వెంకట్ నారాయణ, కే లక్ష్మణరావు, పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవి భద్రం, ఆర్ జగన్నాథం, ఈశ్వర్ గౌడ్, నందకిషోర్, సైదులు, సూర్యం, సాంబమూర్తి, రాము, కంచర్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత కోరం కు రాజకీయ సన్యాసం తప్పదు..

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హర్ సింగ్ నాయక్




**ఇల్లందు జులై 20 (మనం న్యూస్) :** ఇల్లందు ఎమ్మెల్యే వారి క్యాంపు కార్యాలయం నందు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ హరి సింగ్ నాయక్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరి సింగ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రస్థాయిలో ఖండించారు.ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్ పదవులు ఇచ్చిన కొరం కనకయ్యకు ఇల్లందు నియోజకవర్గానికి ,భద్రాద్రి జిల్లాకు ఎలాంటి అభివృద్ధి సాధించలేదని అసెంబ్లీ ఎన్నికల పిదప కోరం కనకయ్యకు రాజకీయ సన్యాసం తథ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భానోత్ హరి సింగ్ నాయక్ జోశ్యం చెప్పారు.. ఇల్లందు ఎమ్మెల్యేగా కొరం కనకయ్య నియోజక వర్గాన్ని మండలానికి ఒకనాయకుడినిఅమ్ముకున్నాడని ,నేడు రాజకీయ వ్యాపారి పొంగులేటి కి ఇల్లందును గుండు గుత్తగా అమ్ముకునే యత్నాలు చేస్తున్నాడని నిందించారు. సీతారామ ప్రాజెక్టు తీసుకురాలేని అసమర్థుడిగా కోరం కనకయ్య చరిత్రలో నిలిచిపోయాడని 2018లో రాష్ట్ర మంతట టిఆర్ఎస్ ప్రభంజనం వీచిన ఇల్లందులో కోరం కనకయ్య చిత్తుగా ఓడిపోవడం ఆయన దివాలా కోరుతనానికి నిదర్శనం .అవినీతి కుటుంబంతో ఊరేగుతున్న కోరం కనకయ్య పగటి కలలు వీడి టికెట్ గతి చూసుకో అని విమర్శించారు. నీకు రానున్న ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాదని దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని ఆర్టీసీ డిపో, పేద ప్రజల సంక్షేమ పథకాలను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని కోరం కనకయ్యను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్,, పరుచూరి వెంకటేశ్వర్లు, ఘాజి, ఖమ్మంపాటి రేణుక ,మనోజ్ తివారి, పీవీ కృష్ణారావు, నీలం రాజశేఖర్, గిన్నారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఎంఎల్ఏ వ్యాఖ్యలకు చీమల వెంకటేశ్వర్లు ఖండన



**ఇల్లందు జూలై 20 (మనం న్యూస్) :** ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు., బుధవారం రైతు వేదికలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కాంగ్రెస్ పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వ్యంగ్యాస్త్రాలను ప్రయోగించారు. కాంగ్రెస్,పార్టీనాయకులను,కార్యకర్తలను మోసం చేసిన ఘనత మీ సోంతం,రైతులను ఆదుకున్న ఘనత మా కాంగ్రెస్ పార్టీ సోంతం ఈ నియోజకవర్గంలో ఎంత మంది రైతులకు ఋణమాఫీ చేసారని రైతులగురించి మాట్లాడుతున్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు ఋణ మాఫీ చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ కే సోంతం.రైతుల కోసమా ఈ రైతు వేదికలు మీ అధికార పార్టీ కార్యక్రమాల కోసమా నాటికి నేటికి పేద,బడుగు బలహీన వర్గాల,రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీనే అనే విషయం ప్రజలందరికి తెలుసు.ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఇల్లందు నియోజకవర్గ ప్రజలు రాబోయే రోజులలో సరైన బుద్ధి చెప్తారు. ముందుంది ముసళ్ళ పండగ తొందర ఎందుకు అని ఎద్దేవా చేశారు...

# మండల ప్రజల వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రతీష్



**ఆళ్లపల్లి జూలై 20 (మనం న్యూస్):** గత నాలుగు రోజులుగా మండల వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షంలు పడుతుండడంతో పొలాల్లోకి వరద నీరు చేరడం ఆళ్లపల్లి, మర్కోడు,సమీపంలో ప్రవహించే జల్లేరు, కోడెల, కిన్నెరసాని, వాగులు ప్రవహిస్తున్నాయి, అంతర్గత గ్రావెల్ రోడ్లు బురద మయంగా మారాడంతో గురువారం ఎస్సై రతీష్ ప్రమాదకర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాల కారణంగా వాగులు, గొర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నయని మండలంలోని ప్రజలు చేపలు పట్టడానికి వెళ్లడం, వాగులను దాటే ప్రయత్నం ఎట్టి పరిస్థితులలోను చేయరాధని తెలిపారు . మారుమూల ఏజెన్సీ ప్రాంతలలో రాకపోకలకు ఇబ్బందికరమైన ప్రదేశాలలో నివసించే ప్రజలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వృద్దులు ముందస్తుగానే సురక్షితమైనా ప్రదేశాలలో నివాసం ఉండే విధంగా కుటుంబ సభ్యులు తగు చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ప్రమాదకరమైన ప్రదేశాలు, కరెంట్ స్తంభాల వద్దకు వెళ్ళ కూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి ,హెడ్ కానిస్టేబుల్ కృష్ణ మూర్తి, కానిస్టేబుల్స్ శ్రీనివాస్.యం, కె . ఉపేందర్ పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**చర్ల జులై 20 (మనం న్యూస్)** : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని న్యూ డెమోక్రసీ నాయకులు గురువారం వర్షం లో ర్యాలీ నిర్వహించారు.

గ్రామ పంచాయతీ రంగం లో పని చేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా జేఏసీ ఆద్వర్యం లో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా15 వ రోజు మండల కేంద్రం లో సమ్మె శిబిరం వద్ద కార్మికులకు మద్దతు గా వర్షం లో ర్యాలీ నిర్వహించి కార్యక్రమం లో నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు కి అనుగుణంగా పి ఆర్ సి బేసిక్ వేతనం 19 వేలు కానీ,జీఓ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులు ఇచ్చే వేతనాలు కానీ,కనీస వేతనం రూ 26 వేలు కానీ ఏదో ఒకటి అమలు చేయాలని డిమాండ్ చేశారు.పని చేస్తూ ప్రమాదం లో మరణించిన కార్మికుడికి 10 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్ సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ ఈఎస్ఐ ,ప్రమాద భీమా సౌకర్యం కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం పంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల మండల సతీష్ కిషోర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

**చర్ల జూలై20 (మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం గెలుపే లక్ష్యంగా పని చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, గురువారం నాడు చిన్నమిడిసిలేరు గ్రామంలో సిపిఎం జోన్ జనరల్ బాడీ సమావేశం శ్యామల చంద్రయ్య అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం పోటీ చేస్తుందని ఆయన అన్నారు, నిరంతరం ప్రజలకు అండగా ఉండేది సిపిఎం అన్నారు, భద్రాచలం నియోజకవర్గం నుంచి గెలుపొంది రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీసింది సిపిఎం ఎమ్మెల్యేలు కుంజ బొజ్జి, సున్నం రాజయ్య మాత్రమేనని అన్నారు,పోడు భూముల సమస్య అయినా, కార్మిక,కర్షక సమస్యలయినా వారికి అండగా నిలిచారన్నారు,ఈ ఎన్నికల్లో కూడా రాష్ట్ర శాసనసభకు సిపిఎం ఎమ్మెల్యేను పంపేవిదంగా కృషి చేయాలని కోరారు,పోడు భూములకు పట్టాలు, పేదలందరికీ ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు, జోన్ కన్వీనర్ బందెల చంటి మాట్లాడుతూ ముంపు గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సిపిఎం నాయకులు తాళ్లూరి క్రిష్ణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పోడు పట్టాలు వెంటనే ఇవ్వాలని కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సమ్మక్క, సుభద్ర, లక్ష్మి, రాజేష్, చిట్టి బాబు,బొర్రయ్య, క్రిష్ణ, ముత్తయ్య, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



## భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు )చర్ల,శబరి ఏరియా కమిటీ పేరిట లేఖ విడుదల

### జూలై 28 నుండి 3 ఆగస్టు వరకు అమరుల సంస్మరణ వారాన్ని గ్రామ గ్రామాన జరపాలని పిలుపు

**చర్ల జులై 20 ( మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్లలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు చర్ల,శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట మావోయిస్టు లేక విడుదల చేశారు. లేఖలో ప్రజా యుద్ధ విప్లవ పంథాను రూపొందించిన భారత విప్లవ నాయకులు, పార్టీ నిర్మాతలు, ఉపాధ్యాయులుపార్టీ నిర్మాతలు,ఉపాధ్యాయులు, కామ్రేడ్ చారు మంజుదార్, కామ్రేడ్ కన్వయ్ చటర్జీలు చూపిన మార్గంలో ప్రజల్ని సంఘటిత పరుస్తున్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న నిర్బంధకాండ అయిన,ఆపరేషన్ సమాధాన్ -ప్రహార్,వ్యూహాత్మక సూరజ్ కుండ్ దాడిని.ప్రజల సంఘటిత శక్తి తో ఎదిరిస్తూ, ఓడిస్తూ నేలకొరిగిన విప్లవ వీరులకు జోహార్లు అర్పిద్దామని.2022 జూలై 28 నుండి 2023 జులై 28 వరకు సంవత్సరకాలంలో 100కు పైగా విప్లవకారులు అమరత్వం చెందారని. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అమరుల సంస్కరణ వారాన్ని విప్లవ పట్టుదలతో పాటించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తన తొమ్మిదేళ్ల కాలంలో రైతుల, కార్మికులు,పోడు భూమి పట్టాల,ఆదివాసీల, దళితుల, మహిళల సమస్యలను పరిష్కరించకుండా వారి పోరాటాలను అణిచివేస్తుందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను,ప్రజా ఉద్యమాల్ని, విప్లవోద్యమాలపై కొనసాగిస్తున్న ఫాసి జాన్ని ఓడించాలని. అదే అమరులకు నిజమైన నివాళులని లేఖలో పేర్కొన్నారు



## వర్షంలో పట్టణమంతా విస్తృతంగా పర్యటించిన మున్సిపల్ చైర్మన్

**ఇల్లందు జూలై 20 (మనం న్యూస్):** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్లు గురువారం ఇల్లందు లో మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ ప్రజలు అప్రమంతం చేసేందుకు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. లోతట్టు ప్రాంతాలు పరిశీలించారు. శిధిలావస్థలో ఉన్న గృహాలను సందర్శించి వారిని వెంటనే ఖాళీ చేయవలసిందిగా ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. శిధిల వ్యవస్థలో ఉన్న గృహాలు వెంటనే ఖాళీ చేసి సురక్ష ప్రాంతాలకు వెళ్లవలసిందిగా కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు వల్ల ఏ సమస్య వచ్చినా ఇల్లందు మున్సిపల్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి మీ సమస్యను తెలుపగలరని కోరారు రెస్ప్యూటివ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## తెలంగాణాలో ఉన్నా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ నాయకత్వం అంత తెలుగుదేశం పార్టీ నాయకులే...

### ఇల్లందు టిడిపి కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ



**ఇల్లందు జులై 20 (మనం న్యూస్) :** నాలుగు రోజుల నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైఅధికార పార్టీ చేస్తున్నా ఆరోపణలను తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ తీవ్రంగా పండించారు. ముఖ్యమంత్రి నుండి మొదులు కొని మంత్రివర్గంలో ఉన్నా 80%మంది తెలుగుదేశం పార్టీ వారు కదా ఎన్టీఆర్, చంద్రబాబు శిష్యులు కాదా. శాసన సభ స్పీకర్, మండలి చెర్మన్ లు టీడీపీలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నవారు కాదా, ఒక బారాస లోనే కాదు కాంగ్రెస్, బీజేపీ లో ఉన్నా చాలా మంది తెలుగుదేశం పార్టీ వాళ్ళుఉన్నారు. ఇది మర్చిపోయి చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తున్నావారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అవహేళన చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చంద్రబాబు శిష్యులు కానీ వారు ఎవరు..?అటు టిఆర్ఎస్ .., ఇటు కాంగ్రెస్.. మరో వైపు బిజెపి లో.. ఉన్నా నాయకులు ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ వారు కదా..? అని ప్రశ్నిచారు. చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి పై ఫలాలు అనుభవిస్తున్నా ప్రభుత్వం దమ్ముంటే వారు చేసిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించండి, నిజంగా హైదరాబాద్ లేకుంటే తెలంగాణాలో ఇంత అభివృద్ధి జరిగేదా.. హైదరాబాదుకు ఐటి రంగాన్ని తీసుకువచ్చింది ఎవరు అని ప్రశ్నించారు ఇకనైనా పద్ధతి మార్చుకుంటే మంచిది లేదంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా సమాధానం ఇస్తుంది అని వారు హెచ్చరించారు..చంద్రబాబు పై బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలమాలు బాలకృష్ణ, ఉప్పునూతల రాజేందర్ గౌడ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బాబులు తీవ్రంగా ఖండించారు.అని తెలిపారు.

## కేంద్రంలో... రాష్ట్రంలో కాంగ్రెస్ దే అధికారం



**(మొదటి పేజీ తరువాయి)** వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే మనందరి లక్ష్యమన్నారు. ఇందుకోసం జిల్లాలోని సీనియర్ నాయకులతో పాటు ప్రతి కాంగ్రెస్ నాయకుడిని, కార్యకర్తను, అభిమానిని కలుపుకుని పోతానన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కన్వీనర్ గా ఎన్నికైన రేవంత్ రెడ్డి కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావిద్, నగర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయలు వీరభద్రం, మాలోత్ రాందాస్ నాయక్, శీలం ప్రతాప్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబీసీ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా జేబీయం చైర్మన్ సైదేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, నాయకులు తాళ్లూరి హనుమంతరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**- నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీతో స్వాగతం...**

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా జిల్లాలో అడుగుపెట్టిన పొంగులేటికి ఘనస్వాగతం లభించింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు నాయకన్ గూడెం నుంచి ఖమ్మం వరకు కార్ల ర్యాలీ నిర్వహించారు. జై శీనన్న జై కాంగ్రెస్ నినాదాలతో రహదారి మొత్తం హెరీరెత్తిపోయింది. ఈ సందర్భంగా మార్గం మధ్యలోని అంబేడ్కర్, రాజీవ్ గాంధీ, వైఎస్సాఆర్ విగ్రహాలకు పొంగులేటి పూలమాల వేసి నివాళ్లర్పించారు. స్వాగతం పలికిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, పాయం వెంకటేశ్వర్లు, బాణోతు విజయబాబు, జారె ఆదినారాయణ, ఊకంటి గోపాలరావు, డాక్టర్ కోటా రాంబాబు, కొందూరు సుధాకర్, చావా శివరామకృష్ణ, దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, గోసు మధు తదితరులు ఉన్నారు.











## పొంగులేటికి డబుల్ ధమాకా...!

### - కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీలో చోటు
### - హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు

**ఖమ్మం జూలై 20 (మనం న్యూస్):** : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా ప్రకటించి వారం రోజులు గడవక ముందే ఆ పార్టీలో మరో పదవి పొంగులేటిని వరించింది. తాజాగా ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల కమిటీలో చైర్మన్ గా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని నియమించగా మరో 25మందిని సభ్యులుగా, ముగ్గురిని ప్రత్యేక ఆహ్వానితులుగా చేర్చింది. కాగా ఇందులో పొంగులేటికి ఎన్నికల కమిటీ సభ్యుల జాబితాలో చోటు దక్కింది. ఈ నేపథ్యంలో ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పొంగులేటి శీనన్నకు డబుల్ ధమాకా అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.